Date : 10-Apr-2010 | Edition : Hyderabad | Page No.: 7 | Page Name: n.a. | Size: 55.37 sq. cm

Sector: FMCG | Circulation: 170000 | AVE: INR 4540.36 | Frequency: Daily

Publication: Vaartha | Title: Tatas JV with Pepsico

# Vaartha

## పెప్సీతో టాటాల జెవి

**ముంబయి, ఏప్రిల్ 9:** పండ్ల రసాల మార్కెట్లో గల అవకాశాలను అన్వేషించాలని ఇందుకోసం జాయింట్ వెంచర్ ఏర్పాటు చేయాలని టాటా, పెప్సీకో నిర్ణయించాయి. టాటా టీ 2007 సంవత్సరంలో తన ఎనర్జీ బ్రాండ్స్‌లో మైనార్టీ వాటాను కోకోకోలాకు 1.2 బిలియన్ డాలర్లకు విక్రయించింది. ఇప్పుడు మళ్ళీ పెప్సీకోతో జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసి ఈ రంగంలో ప్రవేశించడం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్యం మీద దృష్టి మళ్లడంతో పండ్ల రసాలకు గిరాకీ పెరుగుతున్నది. ఈ పండ్ల రసాలు రానున్న సంవత్సరాలలో తమ టర్నోవర్‌లో 50శాతం సంపాదిస్తాయన్న విశ్వాసాన్ని పెప్సీకో సిఇఒ ఇంద్రనూయి వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా వేసవి కాలం కావడం వల్ల శీతలపానీయాలకు మంచి డిమాండ్ ఉందని ఆమె తెలిపారు. వచ్చే సంవత్సరంలో కూడా ఈ డిమాండ్ రెట్టింపు అయ్యే అవకాశం ఉందన్నారు. ఇండియాలో ఎనర్జీ డ్రింక్ మార్కెట్ ప్రస్తుతం రూ.500 కోట్లుగా ఉంది. ఈ సంవత్సరం రూ.1000 కోట్లకు పెరగవచ్చు. అయితే శీతల పానీయాల మార్కెట్ 6000 కోట్ల స్థాయిలో ఉన్నప్పటికీ దాని వృద్ధి రేటు మందకొడిగా సాగుతోంది.



© Vaartha www.vaarttha.com